quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 220 | గురువారం, మే 02 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర



- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా
- కెసిఆర్ బెదిరింపులకే లొంగలేదు
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు

**జగిత్యాల,మే1 క్విక్ టుడే :** దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ

మిగతా 2లో...

## లోక్‌సభ ఎన్నికల బరిలో 525 పోటీ

- సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది
- ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ
- ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి



**హైదరాబాద్,మే1 క్విక్ టుడే :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల

మిగతా 2లో...

## ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

- తెచ్చుకున్న తెలంగాణను ఆగం కానివ్వను - కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ కెసిఆర్



**మహబూబాబాద్,మే1 క్విక్ టుడే :** తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా..? అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు.. వచ్చాయా?? బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోదీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్ఎంబీకి అప్పజె ప్పారు. ఇవాళ ఖమ్మం పట్టంలో మురికి నీళ్లు వస్తున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ..? భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు మీ యొక్క ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు. ల్గ÷తులకు కేసీఆర్

మిగతా 2లో...



## అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

**అయోధ్య,మే1 క్విక్ టుడే :** అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘూరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హరతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘూరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు

మిగతా 2లో...

## కెసిఆర్‌కు బిగ్ షాక్



- ప్రచారంపై 48గంటలపాటు నిషేధం
- అనుచిత విమర్శలపై కాంగ్రెస్ ఫిర్యాదు
- చర్యలు తీసుకున్న ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,మే1 క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కెసిఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తూ ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలపై కొందరు ఈసీని ఆశ్రయించగా.. ఎన్నికల సంఘం తీవ్ర నిర్ణయం తీసుకుంది. దీంతో అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఇసి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై

మిగతా 2లో...

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు

- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్



**హైదరాబాద్,మే1 క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగ నున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉద యం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది.

## కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా...

- సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు
- తెలంగాణ భవన్‌లో మే డే వేడుకల్లో కెటిఆర్



**హైదరాబాద్,మే1 క్విక్ టుడే :** తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చి చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర

మిగతా 2లో...

## వారణాసిలో 13న మోడీ నామినేషన్

### భారీ ర్యాలీ నిర్వహించేలా ఏర్పాట్లు



**వారణాసి,మే1 క్విక్ టుడే :** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు

మిగతా 2లో...

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు




### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్

- తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్,మే1 క్విక్ టుడే :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

మిగతా 2లో...

# బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**- సుమారుగా 10 వేల గ్లాసులు ఉచితంగా అందజేత**
**- వాసవి క్లబ్ జోనల్ ఇంచార్జ్ తేలుకుంట్ల ప్రకాష్**
**- మేడ్చల్ జిల్లా ఇన్చార్జీలు సిద్ధి రాజేందర్, శ్రీనివాస్ హాజరు**




**మేడిపల్లి, క్విక్ టుడే న్యూస్ :** ఎండాకాలం ఎండలు 46 డిగ్రీల సెల్సియస్ దాటడంతో మేడే సంబరాలు పురస్కరించుకొని బోడుప్పల్ కార్పొరేషన్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సుమారుగా పదివేల గ్లాసుల చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ జోనల్ ఇన్చార్జ్ తేలు కుంట్ల ప్రకాష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జీలు సిద్ధి రాజేందర్, శ్రీనివాస్ లు హాజరై ఈ చల్లని మజ్జిగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మే డే సంబరాలు పురస్కరించుకొని ఎండాకాలంలో ఎండలు ఎక్కువ కావడంతో అత్యవసర పరిస్థితుల్లో ఎండల్లో వచ్చి పోతున్న కాలినడకన, వాహన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి బోడుప్పల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బోడుప్పల్ వాసవి క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా చక్కటి, చల్లని కూల్ వాటర్ తో మజ్జిగ ప్యాకెట్లు డ్రమ్ములలో కలిపి ప్రయాణికులకు ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి బస్సులలో, కార్లలో కాలినడకన వెళుతున్న ప్రయాణికులకు ఎదురు వెళ్లి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో తీసుకొని ఈ వేసవికాలంలో ఇంకా ప్రజలకు దగ్గర అయ్యే కార్యక్రమాలు చేపడతామని, ప్రయాణికులు ఎవరు కూడా ఎండలలో ఎండల్లో తిరగకూడదని, వేసవి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో రక్తదాన శిబిరాలు, ఫ్రీ మెడికల్ క్యాంప్స్, స్కూల్ పిల్లలకు స్కూల్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు, ఆర్ఫనేజ్ అండ్ ఓల్డ్ ఏజ్ అనాధాశ్రమాలకు నిత్యవసర సరుకుల పంపిణీ, ట్రాఫిక్ పోలీసులకు పొల్యూషన్ మాస్క్ పంపిణీ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ వాసవి క్లబ్ సభ్యులు నరేందర్, ప్రకాష్, మహేష్,మహేష్, రాజేష్,రాజేష్ బ్యాంక్, గిరి ప్రసాద్, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మనోజ్ కుమార్, ప్రగతి, శ్వేత, దీపిక, శిరీష, రాధిక, యువతి యువకులు హాజరయ్యారు.

(మొదటి పేజీ తరువాయి)

## రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోదంని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో 525 పోటీ

పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

## కెసిఆర్‌కు బిగ్ షాక్

48 గంటల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ దళపతి కేసీఆర్.. తన విమర్శలకు పదను పెట్టారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 5వ తేదీన సిరిసిల్లలో ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ పార్టీ నేతలనుద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు కేసీఆర్ ప్రసంగంపై ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియో క్లిప్‌లను ఈసీకి అందజేశారు. ఆధారాలన్నింటినీ పరిశీలించిన ఎన్నికల కమిషన్.. కేసీఆర్ ప్రచార కార్యక్రమాలకు బ్యాన్ విధించింది. 48 గంటల పాటు ప్రచారం చేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. బుధవారం రాత్రి 8.00 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ప్రచార కార్యక్రమాలపై నిషేధం విధించినట్లు ఇసి పేర్కొంది.

## ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

పదివేలు ఇస్తుండు.. మేం 15 వేలు ఇస్తమన్నడు. 15 వేలు రాలే.. పాత పది వేలు రాలేదు. ఒక్క ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారెంటీలను ఆగం చేశారు. మంచినీళ్లు, కరెంట్ బాధ ఉంది. వడ్లు కొనే పరిస్థితి లేదు. వడ్లకు బోనస్ లేదు. వచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ ఎన్నికల్లో మీ అందరూ ఏకమై యువకులు, లంబాడా మేధావులు, గిరిజనులు ఆలోచనతో పని చేయాలి. ఆలోచనతో పని చేస్తే ముందుకు పోయి విజయం సాధిస్తాం. బీఆర్ఎస్ ఉన్నప్పుడ ఎట్లుండే.. కాంగ్రెస్ పాలనలో ఈ ఐదు నెలలు ఎట్లుంది అని విచక్షణతో ఆలోచించాలి. తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్టాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నా. ఎన్నికల కమిషన్ నిషేధం వల్ల ఎక్కువ మాట్లాడలేకపోతున్నాను.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేపథ్యంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిచి.. మరో పార్టీలోకి వెళ్లడంతో.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర విభజన వేళ... అంటే 2014 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో కేసీఆర్ అధికారాన్ని చేపట్టారు. ఆ క్రమంలో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలు పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సైతం తన కారు పార్టీలోకి తీసుకోవడం గమనార్హం.

## కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్.

## వారణాసిలో 13న మోడీ నామినేషన్

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించా యి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్ని కల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది.

## అయోధ్యరాముడిని దర్శించుకున్న రాష్ట్రపతి

నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహణకు

# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**మేడ్చల్ కలెక్టరేట్ ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :** లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి ఎన్నికల అధికారి గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు






మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఓటరు తుది జాబితా రూపొందించడం జరిగిందని, అలాగే ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీ చేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలిపారు. జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ కు ఓటేద్దాం..

# సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం

### మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్





**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** కాంగ్రెస్ కు ఓటేద్దాం.. సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని 20, 19, 18, 17, 7, 6 డివిజన్ లలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు కాలనీలలో ప్రచారం చేశారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో సునీత మహేందర్ రెడ్డిని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ మెజారిటీ తీసుకువచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల వలె పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు,కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.






# సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి - బోడుప్పల్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**బోడుప్పల్ :** మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్, 9వ డివిజన్ పరిధిలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసినదిగా ప్రతి ఒక్కరిని కోరడమైనది. అలాగే ఈ కార్యక్రమం 21వ డివిజన్ వరకు వెళ్తూ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో 21 డివిజన్ కార్పొరేటర్ సుమన్ నాయకత్వంలో వివిధ కాలనీలోనే పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదో డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు మేడ్చల్ బి బ్లాక్ కార్యదర్శి కిషోర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేటర్లు చందరగౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, భూక్యా సుమన్ గారు, బొమ్మక్ కళ్యాణ్, మోదుగు శేఖర్ రెడ్డి, దానగల్ల యాదగిరి, పులకండ్ల జంగారెడ్డి, రమేష్, దిలీప్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడికి సన్మానం



**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా బండారి రవీందర్ ఎన్నికైన సందర్భంగా వారిని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, జంట కార్పొరేషన్ల మేయర్లు సామల బుచ్చి రెడ్డి, జక్క వెంకట్ రెడ్డి లతో కలిసి శాలువాతో సన్మానించారు. జంట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడంతో పాటు పార్టీని బలోపేతం చేయడంలో సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, చీరాల నర్సింహా, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి, మీసాల కృష్ణ, జక్కా రాములు, శ్రీధర్ గౌడ్, శ్రీహరి గౌడ్, రవి, రాసాల మహేష్, సంటి శివ, బొమ్మకు విశ్వనాథ్, జావీద్ ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా యు టి ఎఫ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



**నల్లగొండ, మే 1. (క్విక్ టుడే) :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయం వద్ద టియస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి యుటిఎఫ్ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శులు పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ్మా, మురలయ్య, నలపరాజు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు జరగాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

### గడ్డం వంశిని భారీ మెజారిటీ తో గెలిపించాలి
### చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్



**చెన్నూర్, మే 01, క్విక్ టుడే న్యూస్ :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం పలు గ్రామలలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చెన్నూర్ యూత్ మండల అధ్యక్షుడు జాడి రాజేందర్ గారు,ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ గెలిపించుకొని, దేశంలో నరేంద్ర మోడీ మత రాజకీయాలను రాష్ట్రంలో కెసిఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తూ నిత్యం నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన వీరిద్దరిని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ అని అన్నారు. అలాగే గ్రామాలలో టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ ఫెయిల్ ఐన యువతకు పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడొద్దని నిరాశ చెందకూడదని పరీక్ష తపితే మళ్ళీ రాయవచ్చు కానీ జీవితం పోతే మళ్ళీ రాదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రేమకుమార్,శ్రీనివాస్, ప్రశాంత్, రాజబాపు, సాయి, శేఖర్, పోచం, తిరుపతి, రాజన్న, శ్రీధర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ పట్టణ సోషల్ మీడియా వారియర్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్



**చెన్నూర్, మే 01. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ పట్టణ సోషల్ మీడియా వారియర్ దండు నరేష్ కొంత కాలంగా కిడ్నీ స్టోన్స్ సంబదిత వ్యాధితో బాధపడుతు మంచిర్యాల ఆంజనేయ ప్రసాద్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా చెన్నూర్ మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అన్న ఆదేశం మేరకు బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ గారు నరేష్ నీ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే డాక్టర్ గారితో మాట్లాడి మెరుగైన వైద్యం అందిచలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు రెవెల్లి మహేష్, గడిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ

**- కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి - బిఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా - అంజన్‌కుమార్‌తో కలసి ప్రచారంలో దానం**



**హైదరాబాద్,మే1:** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు.

ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.

# జగన్ పాలన నుంచి విముక్తే నా లక్ష్యం

**- కూటమి ప్రభుత్వంతో బంగారబాట వేస్తాం**

**- మళ్లీ అధికారంలోకి వస్తే ఉన్న భూములు లాక్కుంటారు - మండిపేట ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్**

**అంబేద్కర్ కోనసీమ,మే1:** మన అభిమాన హీరో చిరంజీవినే అవమానించిన జగన్ ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ దుర్మార్గ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే అని అన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలని పవన్ కోరారు. బుధవారం మండపేట బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని.. రైతాంగానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు కేటాయిస్తామన్నారు. పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ద్వారంపూడి కుటుంబం రాష్ట్ర సంపదను దోచేస్తుందని ఆరోపించారు. 2014లో టీడీపీ, బీజేపీకి జనసేన మద్దతు ఇవ్వటం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. కులాల్ని దాటి వెళ్ళకపోతే రాష్ట్రం నాశనం అయిపోతుందన్నారు. తోట త్రిమూర్తులు, పిల్లి బోస్‌లు రాజకీయ శత్రువులని.. ఇప్పుడు రాజకీయ అవసరాలు కోసం కలిసిపోయారన్నారు. తోట త్రిమూర్తులు జనసేనలోకి రావటం లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామలో కాపు కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని చెప్పి.. స్థలం కాజేసి రెండేళ్లుగా కళ్యాణమండపం నిర్మించలేదన్నారు. ఏపీని జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. గంజాయి పండించే వైసీపీ నేతలు లాభాల్లో ఉన్నారన్నారు. మూడు వేల మంది కౌలు రైతులు చనిపోయారని.. పంట నష్టం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 920 కోట్లు నష్టపోయారని తెలిపారు. మండపేట నియోజకవర్గంలో నాలుగు ఇసుక రీచ్‌లు నుంచి జగన్ నెలకు రూ.10 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. క్లాస్ వార్ అంటున్న జగన్ అందరి సంపద దోచుకుంటున్నారన్నారు. ధైర్యం లేని సమాజం చచ్చిపోతుందన్నారు. ద్వారంపూడి, తోట త్రిమూర్తులు మండపేటలో ఒక స్కూల్ మూయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ఉంటే ఒక్కొక్కరిని తొక్కి నారతీసేస్తా' అంటూ జనసేన అధినేత పవన్ హెచ్చరించారు.



# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

**- భూములు గుంజుకునే దుష్ట ఆలోచన చంద్రబాబుదే**

**- జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలకు తెలుసు - భూమిమీద హక్కుల కోసమే రీ సర్వే చేయించా**


**- చంద్రబాబుకు ఓటేస్తే మోసపోవడం ఖాయం - పాయకరావు పేట సభలో సీఎం జగన్**

**అనకాపల్లి,మే1** ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్.. భూములపై సమగ్ర సర్వే చేయించి.. వారికే హక్కులు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా?. మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషర్లు ఉన్నప్పుడు సర్వే జరిగింది. ఆ తర్వాత సర్వే జరగలేదు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ చేయించలేదు. ఆ సర్వే లేక భూములన్నీ సబ్ డివిజన్ జరక్క, భూముల కొలతలు సరిగ్గా లేక అమ్ముకోడానికి కొనుక్కోడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోర్టుల చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతూ, డబ్బులు ఇచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి మార్చాలి అని ప్రతి ఒక్కరి భూమి మీద సంపూర్ణ హక్కు ఇవ్వాలని ప్రతి గ్రామంలో రీ సర్వే చేయించాం' అని సీఎం వివరించారు. వాళ్ల భూముల మీద సర్వ హక్కులూ వాళ్లకి ఇవ్వడానికి బౌండరీస్ నాటించి, రికార్డులన్నీ అప్డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ రైతులకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ దాని మీద కూడా దుష్ప్రచారాలు జరుగుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు, బాబు మోసాలకు మధ్య జరిగే యుద్ధం ఇది. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది, విలువలకు, విశ్వసనీయతకు ఓటేయడానికి మీరంతా సిద్ధమేనా?. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోవడమే. ఎన్నికల్లో మీరు వేసే ఓటే పేదల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. 59 నెలల్లో విప్లవాత్మక పాలన చేయడంతో చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తోంది. మీ జగన్ మంచి చేశాడని చంద్రబాబుకు కోపమొస్తుందని సీఎం జగన్ ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు ఇంటివద్దే పెన్షన్ ఇవ్వడం విప్లవం అవునా?కాదా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం విప్లవాత్మక మార్పు. ఉన్నత చదువుల కోసం విద్యాదీవెన, వసతి దీవెన.. పిల్లలను బడులకు పంపే తల్లులకు అమ్మఒడి పథకం.. అక్కా చె÷-లలెమ్మల కోసం ఆసరా, చేయూత, సున్నావడ్డీ.. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లలెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్.. మహిళల రక్షణ కోసం దిశా యాప్ తీసుకొచ్చాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. రైతన్నకు తోడుగా పెట్టుబడి సాయం విప్లవాత్మక మార్పు. పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ విప్లవాత్మక మార్పు. సకాలంలోనే ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్ విప్లవాత్మక మార్పు. ఫ్యామిలీ డాక్టర్ విప్లవాత్మక మార్పు.



## తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు

**వైరల్‌గా మారిన సిఎం రేవంత్ ట్వీట్**




**హైదరాబాద్,మే1:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రస్తుత పాలనపై బీజేపీ విమర్శలు పేలుతుండగా.. కేంద్రంలో బీజేపీ పాలనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా బీజేపీని ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది 'గాడిద గుడ్డు' తప్ప అంటూ సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది..ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ ఇలా సాగింది.తెలంగాణ అడిగింది?... పాలమూరు – రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ...బీజేపీ ఇచ్చింది..'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ..బీజేపీ ఇచ్చింది'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'.తెలంగాణ అడిగింది...మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది ..'గాడిద గుడ్డు'తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు, పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

## జనసేనకు స్వల్ప ఊరట

**రెండు పార్లమెంట్ స్థానాల్లో గాజుగ్లాస్ తొలగింపు**

**హైకోర్టులో అఫిడవిట్ సమర్పించిన ఇసి**

**అమరావతి,మే1:** జనసేన పార్టీ గుర్తు కేటాయింపులో స్వల్ప ఊరట దక్కింది. ఆ పార్టీకి పూర్తి ఊరట దక్కకున్నా కొంత మేర రిలీఫ్ లభించింది. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ అభ్యర్థులు ఎవరికి కూడా గాజు గ్లాస్ గుర్తు కేటాయించబోమని ఎన్నికల సంఘం తెలిపింది. జనసేన గుర్తుపై ఈమేరకు ఈసీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పటికే ఇచ్చిన ప్రాంతాల్లో రివ్యూ చేస్తామని ఈసీ అఫిడవిట్‌లో పేర్కొంది. మొత్తానికి జనసేనకు కాస్త రిలీఫే కానీ మొత్తానికి అయితే కాదు. ఇది పోటీ చేయని ప్రాంతాల్లో గ్లాస్ గుర్తు కేటాయించడమంటే కూటమికి నష్టం చేకూర్చడమే కనుక మరి దీనిపై ఈసీ ఏం చేస్తుందో చూడాలి. 'జనసేన' గుర్తు... గాజు గ్లాసును ఇతరులకూ కేటాయిస్తే!? ఓట్ల వేటలో మాయోపాయానికి కచ్చితంగా తెరలేపినట్లే అవుతుంది. కూటమి ఓట్లను చీల్చే కుట్ర అమలు చేస్తున్నట్లే అనడంలో సందేహమే లేదు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. ఈ క్రమంలో దొంగాట మొదలుపెట్టింది. జనసేన అభ్యర్థులు లేనిచోట... జనసేన గుర్తయిన గాజు గ్లాస్‌ను స్వతంత్రులకు కోరి సాధించుకునేలా కుట్ర పన్ని ఆ పార్టీ పోటీ చేయని స్థానాల్లో కామన్ సింబల్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థులకు గాజుగ్లాస్ గుర్తును ఇచ్చేలా చేసింది. అంటే... జనసేన తరఫున బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఇదే గుర్తును.. ఇండిపెండెంట్ అభ్యర్థులకు అదే గుర్తు కేటాయించారు. ÷ాస్తవానికి ఇండిపెండెంట్లకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన కొద్ది సేపటికే గుర్తుల కేటాయింపు జరగాలి. కానీ... సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయినా, రాత్రి పొద్దుపోయేదాకా పలుచోట్ల గుర్తుల కేటాయింపు ప్రక్రియ ముగియలేదు. అంటే... గ్లాసు గుర్తు కోరుకునే వారి కోసమే ఈ కాలయాపన చేశారనే అనుమానాలు తలెత్తాయి. చివరికి నారా లోకేశ్ పోటీ చేస్తున్న మంగళగిరిలోనూ ఒక అభ్యర్థికి గ్లాసు గుర్తు కేటాయించారు. దీంతో జనసేన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.

## రైతు సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

**- 12సీట్లు గెల్చుకుని కేంద్రంలో నిలుస్తాం**

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**మెదక్,మే1:** రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రె లు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. తాను ఎంపీగా కష్టపడి గత నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేశానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దిని అడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ప్రజలను మోసం చేసి గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల్లో తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని ప్రకటించి ఎందుకు చేయలేదన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీ ఇవ్వకున్నా గిరిజన తండాలను గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 12 సీట్లు రావడం ఖాయమన్నారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్టులో తరలించి జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ రైతులకు సాగునీరు అందించే ప్రణాళిక ఉందన్నారు.

## జయరాం నాయుడు అరెస్ట్‌పై భగ్గుమన్న టిడిప

**త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నేతల ఆందోళన**

**టిడిపి నేతలపై అక్రమ కేసుల వెనక ఎమ్మెల్యే**

**అనంతపురం,మే1:** టీడీపీ నేత జయరాం నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం నేతలు ఆందోళనకు దిగారు. అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. గత అర్ధారాత్రి టీడీపీ నేత జయరాం నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. దీంతో ఉద్దేశపూర్వకంగానే తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆందోళన చేపట్టారు.

## పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై
# ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి

**ఓటర్లను ప్రలోభ పెడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలి**

**ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపాలి**

**జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం: మే 1, :** కొత్తగూడెం పట్టణంలోని ఐఎమ్ఎ ఫంక్షన్ హాలులో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకుని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా భాద్యతగా పనిచేయాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన చెక్పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర నుండి ఎన్నికల సంఘం ప్రతి కదలికను నిశితంగా పరిశీలిస్తుందని తెలియజేసారు.ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఎన్నికల బందోబస్త్ మరియు ఇతర విధుల గురించి ఎవరికైనా సందేహాలు ఉంటే వెంటనే సంభందించిన అధికారులతో మాట్లాడి వాటిని నివృత్తి



చేసుకోవాలని తెలిపారు.పాతనేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను,రూట్ మ్యాప్ ను గురించి తమ సిబ్బందికి ముందుగానే వివరించి వాటిని సందర్శించాలని సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,డీఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్,రవీందర్ రెడ్డి,చంద్రభాను,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతను విస్మరిస్తున్న బిజెపి ని ఓడిద్దాం

**కార్మికుల హక్కుల సాధన డిబిఎఫ్ ప్రచారోద్యమం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**ఉమ్మడి మెదక్ : మే 1, :** కొట్లాది మంది అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రతను విస్మరిస్తున్న మతతత్వ బిజెపి ని పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. డిబిఎఫ్ అధ్వర్యంలో 138 వ మేడే కార్మిక దినోత్సవం సభను బుధవారం రామాయంపేట పేటలోని శ్రీకర పంక్షన్ హల్ లో నిర్వహించారు.ఈ సభలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మేడే పురస్కరించుకొని ఉపాధి,గృహ,భవన తదిత ర అసంఘటిత కార్మికుల హక్కుల సాధన ప్రచారోద్యమాన్ని చెపట్టామన్నారు.శ్రమ చెద్దాం,శ్రమను గుర్తిద్దాం,శ్రమను గౌరవి ద్దామన్నారు.అసంఘటిత రంగ కార్మికులైన వ్యవసాయ, ఉపాధి,గృహ,భవన తదితర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు.పొరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లెబర్ కొడ్ లు గా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందన్నారు.అసంఘటిత కార్మికులకు కనీస,సమాన వేతనాల ను అందించకుండ శ్రమ దోపిడి కి పాల్పడితున్నారన్నారు.పేదల ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హమి పధకానికి నిధులు తగ్గిస్తూ పధకాన్ని



ఎత్తివెసెందుకు కుట్ర చెస్తుందన్నారు.పట్టణ ప్రాంతాలలో సైతం పట్టణ ఉపాధి హమి పధకాన్ని అమలు చెయాలన్నారు. అసంఘటిత కార్మికులకు అయిదు లక్షల భీమా పధకాన్ని ప్రవెశ పెట్టలన్నారు.కార్మికుల పని గంటల తగ్గింపు,కనీస వెతనాల అమ లుకు,మహిళలకు ప్రసూతి సెలవులను డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ప్రవెశపెట్టారని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని మారుస్తామ ని,రిజర్వేషన్లను ఎత్తివెస్తామని బహిరంగంగా నే ప్రకటిస్తున్న మనువాద బిజెపిని ఓడించాల న్నారు.ఈ సమావేశంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, యం అర్ పిఎస్ నాయకులు పాతూరి రాజు,గురుగుల శ్రీ నివాస్,జాతీయ మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజివ్,,డిబిఎఫ్ మండల నాయకులు కల్వకుంట్ల చంద్రం,రాజు, రాయాలపూర్ సత్యం, రాయిన్ పల్లి నర్సింలు వివిధ సంఘాల నాయకులు సాగర్ సురెష్,ఆనం దరావు,ఇసాక్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.సమా వేశంలో భారత రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చేశారు.

# కార్మికుల ఐక్యతే విజయానికి సోపాణం

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్



**గార్ల: మే 1,**
138వ మేడే సందర్భంగా సిపిఐ గార్ల మండల సమితి ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న జెండా ఆవిష్కరించి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ ముక్య అతిథిగా పాల్గొన్న అమరుల స్మారక స్తూపానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల చెమట, నెత్తుటితో కూడిన అదనపు విలువను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తిన పెట్టుబడిదారుల దోపిడీపై, వేతన బానిస త్వంపై 1886 మే మాసంలో ఉద్యమించిన కార్మికుల పోరాట విజయమే మేడే అని అన్నారు .ప్రపంచీకరణ రూపంలో హరిస్తున్న కార్మిక హక్కులను పరిరక్షించుకోవాలంటే శ్రమ జీవులకు ప్రతిఘటన తో తప్ప మరో మార్గం లేదని అన్నారు .దేశంలో కార్మికులను నిలువు దోపిడి చేస్తున్న ప్రభుత్వంపై ఉద్యమమై ఎదిరించాల్సిన అవసరం, సమస్యలను పరిష్కరించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.చరిత్ర పొడవునాబానిసత్వం, అర్ధ బానిసత్వం, వేతన బానిస త్వంపైన చెలరేగిన వర్గ పోరాటాలే ఆయా సమాజాల మార్పునకు హేతువు అనే మార్క్సిస్టు చలన సూత్రాల వెలుగు ప్రపంచమంతా ప్రసరించిందని అన్నారు. అయితే భారతీయ కుల వ్యవస్థలో పీడిత కుల-వర్గ కార్మికుల ఐక్యతే విజయానికి సోపానమనే పాఠాన్ని బొంబాయి మిల్లు కార్మికవర్గ పోరాటం అందించింది. అలాగే మేడే పోరాట వారసత్వం చికాగో నగరం నుంచి సోషలిస్టు సమాజాల దాకా ఒక గుణాత్మక మార్పుగా కొనసాగుతూ వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు సారిక శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్,మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్,కలింగరెడ్డి,కాంతమ్మ, జనార్దన్,వెంకటనర్సమ్మ,కోటేశ్వరి,వీరన్న,సత్యం,స్వామి,రమేష్, బిచ్చా, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## లాయరా మజాకా-లడాయ లౌక్యమా అనుకునేటట్లు చేసిన ఎంపీ అభ్యర్థి లాయర్ నర్రి స్వామి కురుమ






**భువనగిరి : మే 1 :** గెలుపే లక్ష్యంగా ప్రజాసేవ ధ్యేయంగా ముందుకెళ్లాలని లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అంటున్న లాయర్ నర్రి స్వామి భువనగిరి ఎంపీ అభ్యర్థి మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద చర్చనీ అంశంగా మార్చారు వారు గత మూడు వరుస ఎన్నికల్లో పోటీ చేస్తూ నాకు బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే లక్ష్యమని ఎన్నో చిన్న చిన్న పార్టీలు బీఫామ్స్ ఇచ్చిన తీసుకోకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ ప్రధాన పార్టీలకు కూడా రాని విధంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించేటటువంటి ఫ్రీ సింబల్స్ లో కావచ్చు లేదా సీరియల్ నెంబర్ విషయంలో కావచ్చు తన యొక్క చాకచక్యాన్ని ఉపయోగించి మూడుసార్లు వరుసగా ఒకే గుర్తు ప్రెజర్ కుక్కర్ ఒకే సీరియల్ నెంబర్ 29 వచ్చే విధంగా తీసుకుని తన యొక్క న్యాయవాద వృత్తి నైపుణ్యానీ చాటిచెప్పారు ఇక మిగిలింది బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ కూడా చైతన్యమై కేవలం రెండు సంవత్సరాల లోపే మూడు ఎన్నికలలో సేమ్ గుర్తు సేమ్ సింబల్ తో పోటీ చేస్తూ ఇకనైనా నా బడుగు బలహీన వర్గాలు చైతన్యమై తమ ఓటు తమ బడుగు బలహీన వర్గాల వర్గాల అభ్యర్థి నర్రి స్వామికి వేసి బడుగు బలహీన వర్గాలని రాజ్యాధికారంలో భాగమయ్యే విధంగా కృషి చేయాలని ప్రతి ఒక్క ఓటర్ మహాశయునికి చేతులెత్తి వందనాలు తెలియజేస్తున్నానని తెలియజేశారు ఈ విషయాము తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా బోనగిరి నియోజకవర్గ లోనీ మునుగోడు నియోజకవర్గం లో విస్తృతంగా చర్చనీ అంశంగా నిలిచింది

## లంబాడి గూడా జగదాంబ దేవాలయంలో పూజలు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్





**బెజ్జూర్ :మే 01, :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని లంబాడి గూడ లో సేవాలాల్ మహారాజ్ జగద్ధంబ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, బంజారా సాంస్కృతి సంప్రదాయం ప్రకారం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సన్మార్గసములో నడవాలని, లంబాడా ల (బంజారా )ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ దీక్ష గురు సంత్ శ్రీ తపస్వి శ్రీ శ్రీ శ్రీ ప్రేమ్ సింగ్ మహరజ్ అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,అందరూ చదువు కోవాలని,సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని అన్నారు. అనంతరం బంజారా ల సమక్షంలో లంబాడి గూడకు లిప్రేమ్ నగర్ గా నామకరణం చేశారు.. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు మోతిరామ్ మహారాజ్,,దుప్పనాయక్, కేసునాయక్, చత్రు నాయక్, వసంత్ నాయక్, బిక్షపతి,మంజి నాయక్ సంతోష్ నాయక్, కుమార్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## కార్మికులు తమ హక్కు కోసం రక్తం చిందించి,పోరాడి,సాధించిన రోజు మేడే-సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్




**చెన్నారావుపేట,1 మే :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం,సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం చెన్నారావుపేట మండల కమిటీ సభ్యుడు పరికి మధుకర్ మాట్లాడుతూ:చికాగో నగరంలో పారిశ్రామికవేత్తుల దోపిడిని నిరసిస్తూ పని గంటలు తగ్గించాలని చేసిన పోరాటంలో అనేకమంది కార్మికులు అమరులయ్యారని పని గంటలు తగ్గించుకోవడంలో ఆ పోరాటం మరవలేదని వారిని వారి పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం మరింత ముందుకు సాగాలని వారు సూచించారు.మేడే స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని%ఎ%కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల అశోక్,ఎండి యాకూబ్, గర్నపెల్లి రాజు,మహంకాళి, సాంబయ్య,పులి సాంబయ్య, కుక్కల రాజు,గుళ్ళపల్లి స్వామి, ఏం డి భాష్మియా,కొయ్యడి రమేష్,గునిగంటి రమేష్, అనిల్, నవీన్ల బాబు,పులి రవీందర్,సౌరపు సరోజన, మరియు గ్రామపంచాయతీ కార్మికులు,ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**కాజీపేట:మే 01 ,**
కాజీపేటపట్టణం, 62వ డివిజన్ లో, వరంగల్ పశ్చి మ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ పార్లమె ంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య , విజయమే లక్ష్యంగా భారీ మెజారిటీతో గెలిపించాలని 62వ డివిజన్ లో సోమిడి బొడ్రాయివద్ద ప్రచారాన్ని ప్రారంభోత్సవం చేసి 62వ డివిజన్ లోని బూత్ లలో బూత్ సభ్యులతో కలిసి ప్రచారం చేసిన జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుంచుబిఅశోక్ పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగుబిరాజయ్యయాదవ్, డివిజన్ అధ్యక్షులు పాలడు గులబిఆంజనేయులు, 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ మహిళ అధ్యక్షులు, సోషల్ మీడియా కోర్డినేటర్, మహిళ నాయకురాలు, 62వ డివిజన్ బూత్ కన్వీన ర్లు, కమిటీ సభ్యులు, 62వ డివిజన్ బూత్ ఇన్చార్జులు, ముఖ్యనాయకులు, 62వ డివిజన్ యూ త్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు.....

# నేటి నుంచి మారనున్న రూల్స్ ఇవే!




**హైదరాబాద్ : మే 1,**
: నేటి నుంచి మారనున్న రూల్స్ ఇవే!
దేశంలోని పలు ప్రముఖ బ్యాంకులు సేవింగ్స్ అకౌంట్ సర్వీస్ ఛార్జీలతో పాటు, క్రెడిట్ కార్డ్ నియమాల్లోనూ పలు మార్పులు చేశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్ బ్యాంకు, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులు ఆ జాబితాలో ఉన్నాయి. సవరించిన ఛార్జీలు నేటి నుంచే అమల్లోకి రానున్నాయి. ఎస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డులతో లావాదేవీలు జరిపితే 1 శాతం వరకు ఛార్జీ విధించనున్నాయి.

## జనసేన ఉన్నచోట వేరేవారికి ‘గాజు గ్లాసు’ ఇవ్వం: ఎలక్షన్ కమిషన్




**ఆంధ్రప్రదేశ్ : మే 1, :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించడంపై ఎన్నికల సంఘం స్పందించింది. జనసేన పోటీ చేసే స్థానాల్లో ఇండిపెండెంట్ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులకు ఈ గుర్తు కేటాయించట్లేదని హైకోర్టుకు నివేదిక ఇచ్చింది. గాజు గ్లాసు గుర్తును కొందరు స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడంపై జనసేన పార్టీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఎలక్షన్ కమిషన్ తాజా స్పందనతో విచారణ ముగిస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్




**హైదరాబాద్ : మే 1,**
ఎందుకూ ఉపయోగపడని గుజరాత్ బీడు భూముల్లో 72 వేల ఎకరాల్లో గౌతమ్అదానీ ప్రపంచంలోనే అతి పెద్ద సోలార్ పార్క్ నిర్మించారు. ఇది ముంబై వైశాల్యంతో సరిసమానం. ప్యారిస్ కి 5 రేట్లు పెద్దదైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం 2022 లో మొదలు పెట్టి 2023 డిసెంబర్ నుంచి 30 గిగా వాట్స్ పవర్ (గిగా వాట్స్) ఉత్పత్తిని ప్రారంభించింది. ఒక గిగావాట్స్ తో 8,76,000 గృహాలకి 1 సంవత్సరం పాటు కరెంటు ఇవ్వచ్చు..

# 3 తేది నుంచి హోమ్ ఓటింగ్ ప్రారంభం: వికాస్ రాజ్

**తెలంగాణ : మే 1, :**తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 3వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హెూం ఓటింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.అన్ని చోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని వెల్లడించారు. హైదరాబాద్‌లో 3,986 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్న వికాస్ రాజ్.. ఎన్నికల విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయని పేర్కొన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నామని వివరించారులిలోక్సభ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది పోటీ చేస్తున్నారు. ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది బరిలో నిలిచారు. 85 స్వతంత్రులు పోటీలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో నిలిచారు. ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు , 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు వాడాల్సి వస్తుంది. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో ఒక ఈవీఎం సరిపోతుంది. ఈసీకి చెప్పి అదనంగా కొన్ని ఈవీఎంలు రప్పిస్తున్నాం.” అని వికాస్ రాజ్ తెలిపారు.

# ఫస్ట్ క్లాస్ అడ్మిషన్లకు ఆరేండ్ల నిబంధన ఈ ఏడాది లేదు

### బుర్రా వెంకటేశం వెల్లడి

**హైదరాబాద్ : మే 1:** ఒకటో తరగతిలో పిల్లల అడ్మిషన్లకు ఆరేండ్ల నిబంధనను 2024-25 విద్యాసంవత్సరంలో అమలు చేయడం లేదని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం వెల్లడించారు. గతంలో కొనసాగిన నిబంధనలే కొనసాగుతాయని తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల తోమాట్లాడారు. కేంద్రవిద్యాశాఖ ప్రకటించిన ఆరేండ్ల నిబంధనను తెలంగాణ సహా ఏడు రాష్ట్రాలు అమలు చేయడంలేదని తెలిపారు. దీని అమలుకు సమస్యలున్న నేపథ్యంలో మరింత సమయం కోరినట్టు చెప్పారు.

## దిందా గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు డొకే రాజన్న రమగోని నిలగౌడ్ పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం



**చింతల మనేపల్లిలి:మే 01, :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలంలోని దిందా గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు, డొకే రాజన్న, రమగోని నిలాగౌడ్,దిందా గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కెసీఆర్ ప్రభుత్వ హయంలో కళ్యాణ లక్ష్మి పథకం తో పేదింటి అడ బిడ్డకు ఒక లక్ష రూపాయలు సహాయం అందించి, పేదింటి కుటుంబాన్ని ఆదుకున్న ఘనత కెసీఆర్ ది అని,వివారించారు.అలాగేఈ పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు 1వ నంబర్ కారు గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి గా భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నీకడి రంగయ్య రగుండి మనోహర్, నీకడి వెంకటేశ్, నీకడి వినాయక, జబరి శ్రీనివాస్, దాన్నూరి ప్రశాంత్, భిక్షపతి, వెంకటేష్,విలాస్ దేవాజీ, అనంతు, బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు....

# ఘనంగా మే డే జెండా ఆవిష్కరణలు





**నర్సంపేట: మే 1:** దుగ్గొండి మండలంలో ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవా లు. ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ
మేడే ఉత్సవాలను భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( ఐక్య) ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది. రేపల్లె గ్రామంలో కుసుంబ బాబూరావు, అడవి రంగాపురం లో సింగర్ మల్లికార్జున్, తిమ్మంపేటలో నాగెల్లి కొమురయ్య, నాచినపల్లిలో బత్తిని కుమారస్వామి, బికాజి పల్లిలో సాంబయ్య, బలవంతపురంలో ఎల్ల బోయిన రాజు, దుగ్గొండి మండల కేంద్రంలో నర్సంపేట పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మేడే జెండాలను ఆవిష్కరించడం జరిగింది.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం




**కాజిపేట్: మే 01,**
: మడికొండలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో పదో తరగతి విద్యార్థులు 9.5 జిపిఏ సాధించిన సిహెచ్ శృతి తో పాటు 9.3 జిపిఎస్ సాధించిన జి మేఘన ,9.2 జిపిఎస్ సాధించిన ఏ రోహన్ ,మరియు 9.0 జిపిఎస్ సాధించిన కే పావనీ,యులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సంధ్యారాణి, మడికొండ ఎస్సై రాజబాబు, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ , విద్యార్థులను అభినందించారు శాలువాతో సత్కరించారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని మంచి చదువుతోపాటు ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆశీర్వదించారు 95% ఫలితాలు సాధించినందుకు గాను ప్రధాన ఉపాధ్యాయురాలు,మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు

# గురుకులాల్లో ఉత్తమ ఫలితాలు



**కాజీపేట:మే 01, :** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల సీఓఈ బాలురు వర్ధన్నపేట మడికొండ యందు 2023-2024 సంవత్సరంలో ఎస్ఎస్సి లో 100 % పాస్ సాధించినందుకు కళాశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ కుర్షిద్ , మరియు వైస్ ప్రిన్సిపల్ యు వీరాచారి, మరియు పాఠశాల/ కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్తుల కృషిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ సంవత్సరం 78 మంది విద్యార్థులు హాజరవగా, 34 మంది విద్యార్థులు 9.0 మరియు ఆ పైన జిపిఏ సాదించినారు. 30 మంది విద్యార్థులు 8.0 మరియు ఆ పైన జిపిఎ సాదించినారు. మిగిలిన విద్యార్థులు 7.0 మరియు ఆపైన జిపిఎ తో ఉత్తీర్ణులైనారు. మాస్టర్ శ్రీవన్ మరియు యశ్వంత్ లు 9.8 జిపిఎ తో మాస్టర్ మనస్విత్,వరుణ్ మరియు సంతోష్ లు 9.7 జిపిఎ తో ఉత్తీర్ణులు అయినారు. మంచి ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను ఆర్సిఓ
విద్యారాణి , ప్రిన్సిపాల్ కుర్షిద్ , వైస్ ప్రిన్సిపల్ శ్రీ వేరాచారి మరియు పాఠశాల/కళాశాల ఉపాద్యాయ మరియు ఉపాద్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు

# తల్లి ఆశీర్వాదాలు తీసుకున్న కొండేటి శ్రీధర్





**వర్ధన్నపేట ప్రతినిధి : మే1,** మాజీ శాసన సభ్యులు,భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ జన్మదిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలోని వారి నివాసంలో వారి తల్లిగారైన ఎల్లమ్మ ఆశీర్వచనాలు తీసుకోగా పట్టణ యువకులు శ్రీధర్ నీ కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలుపడం జరిగింది.

## బాపూజీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసిసియేషన్ వారు అల్పాహారం మరియు మజ్జిగ పంపిణీ చేశారు



**కూకట్పల్లిబీమే1,**
లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బాపుజి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు 2016 నుండి వేసవి కాలంలో ఐ డి పి ఎల్ వద్ద చలి వేంద్రం ను నిర్వహిస్తున్నామని, కొవిడ్ కారణంగా మధ్యలో ఈ కార్యక్రమం చేయలేక పోయాము. ఈ సంవత్సరం తిరిగి ప్రారంభించి నేటి తో 41వ రోజు, ఈ రోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం అల్పాహారం మరియు మజ్జిగ పంపిణీ నిర్వహించారు.జూన్ 15 వ తేదీ వరకు ఈ చలి వేంద్రాని నిర్వహించ తలపెట్టి నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపూజీ సీనియర్ సిటిజెన్ సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం స్థాయి దిగజార్చేలా రేవంత్ ప్రసంగం

### భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శ

**హైదరాబాద్,మే1:** ముఖ్యమంత్రి హోదా స్థాయిని దిగజార్చేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. ఆయన మాటల్లో పస లేదని ప్రజలు గుర్తించారన్నారు. నాంపల్లిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, భారాస నేతల ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. ఆఖరికి ఫేక్ వీడియోలు సృష్టించే స్థాయికి రేవంత్‌రెడ్డి దిగజారారని విమర్శించారు.రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారన్నారు. రాజ్యాంగాన్ని ధర్మ గ్రంథంగా చూస్తామని మోదీ, అమిత్‌షా చెప్పారని గుర్తుచేశారు. దాన్ని మార్చే ప్రసక్తే లేదని తమ పార్టీ అగ్రనేతలు చెప్పారని.. అంబేడ్కర్‌ను అవమానించేలా రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు ప్రయత్నించారని లక్ష్మణ్ విమర్శించారు.

# మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం

## –సిఐటియు, సిపిఎం అధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**గార్ల: మే 1,** నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక చట్టాలకు తూట్లు పోడుస్తూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మేడే పోరాట స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను మండలంలో సిఐటియు, సిపిఎం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక మంగపతిరావు భవనం లో పార్టీ జెండా ను గుండా వెంకటరెడ్డి, రైల్వే స్టేషను దగ్గర అలవాల సత్యవతి, పంచాయితీ కార్యాలయం ముందు దాస్,సుందరయ్య స్తూపం వద్ద కె.ఈశ్వర్ లింగం, నెహ్రూ సెంటర్ లో టి.రమా,మర్రి గూడెం ఆటో సెంటర్ లో యం.నాగమణి, బిల్డింగ్ అడ్డ వద్ద ఎస్ కె.మౌలానా,యాదగిరి,జడ శ్రీను,రిక్షా కార్మిక యూనియన్ సెంటర్ లో బిక్షం, రమా, బి.హరి నాయక్ లు జెండాలను అరుణా పతాకాలను ఆవిష్కరించారు.స్దానిక సిపిఎం కార్యాలయంలో నుండి బయలు దేరిన కార్మిక ప్రదర్శన నెహ్రూ సెంటర్ మీదుగా డోర్నకల్ రోడ్, నుండి, బాలికల ఉన్నత పాఠశాల, పినిరెడ్డిగూడెం ఆటో సెంటర్, మెయిన్ రోడ్డు, బయ్యారం రోడ్డు మీదుగా సాగింది. అనంతరం సిపియం కార్యాలయంలో ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన జరిగిన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ చికాగో నగరం లో పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో ఎందరో అమరవీరులు అసువులు బాసి ఎందరో పోరాట వీరులకు పోరాట స్ఫూర్తిని నింపారని అన్నారు.పోరాడి సాధించుకున్న హక్కులను కాల రాసే విధంగా నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని కార్మిక విధానాలను ప్రతిఘటించి కార్మిక హక్కుల ను కాపాడుకోవడం కార్మికుల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అన్నారు.దేశంలో కోట్లాది మంది అసంఘటిత రంగా కార్మికులు శ్రమ దోపిడి కి గురౌతున్నారని,అనేక మందికి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు సంఘటితమై కార్మికుల హక్కుల పరిరక్షణ కు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు,బి.ఉపేందర్ రెడ్డి,సిహెచ్ ఎల్లయ్య, ఎ.వీరాస్వామి,ఎ.రామకృష్ణ, ఎస్.కె బాజి,బి. లోకేశ్వ రావు,సింగం వెంకటేశ్వర్లు,జె.సత్యం,సిహెచ్. బాబు,కైబాబు, వి.మోహన్,కె.రామకృష్ణ, బి.అప్పిరెడ్డి,వి.కోండయ్య, జి.అశోక్,కె ఎల్లయ్య,నాగేశ్వరరావు, మల్లయ్య, దాస్, దస్తాగిరి,కోటయ్య, సర్వర్, కె.మహేశ్వరావు,పి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై కంకర వేసి కాటేస్తున్నారు...?

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :మే 01, :**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమనా గ్రామం రహదారి పనితీరుకు, డొంకలా అద్దం పడుతోందని, మీడియా జర్నలిస్ట్, కి బాధితులు గోడును వెళ్లబోసుకున్నారు.కష్టాలలో ఉన్నప్పుడు స్నేహితులు బంధువులు కట్టుకున్న భార్యపిల్లలు వస్తారని,ఆశలు ఉంటాయి,కానీ ఈ రోడ్డు నిర్లక్ష్యంతో ప్రమాద ప్రయాణంలో చనిపోతే బాధ్యులేవరని ప్రశ్నించారు. ఇక్కడ రోడ్డుపై కంకర వేసిన అధికారులు మళ్ళీ వస్తారని, వేసిన కంకరను ప్రయాణం సదుపాయంగా మారుస్తారని, అనుకుంటే సమంజసమా అంటున్నారు. ఆ దారిగుండా ప్రయించే మానవ ప్రాణులు, సామాన్య జీవుల మనుషుల ప్రాణాలంటే అస్సలు లెక్కలేదా అన్నట్లుగా ఆ దారిగుండా ప్రయించే బాధితులు, కన్నిటిపర్యంతం అవుతున్నారు. కాగా ప్రతినిధి అటుగా న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి రోడ్డు దుస్థితి పరిస్థితిని, మీడియా ప్రతినిధి దృష్యాన్ని చిత్రీకరించారు.అయితే గుంతలమయంగా మారిన,ఈ మార్గాన్ని పునరుద్ధరించేందుకు కాంట్రాక్టర్ తారు తొలగించి కంకర పరిచారు. ఆగమేఘాలుగా రోడ్డుపై కంకర వేసి ఆలస్యంగా రోడ్డుపై,కంకర రాళ్లు నిద్రపోతున్నాయని అవి వాహనాల తాకిడికి సగం సైతం తుక్కు అవుతున్నాయని, తెలిపారు.ఆ తరువాత తారు వేయకుండా వదిలేశారు. రాకపోకలు సాగించే పాదచారులకు, వాహనదారులకు కంకర గుచ్చుకుంటోంది. ద్విచక్ర వాహనంపై వెళితే అదుపు తప్పి కిందపడి,ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, పెద్ద వాహనాలు వెళ్లేటప్పుడు వెనుక వచ్చే వాహనదారులు ముందుకు, సాగాలంటే కళ్లల్లో దుమ్ము పడి, అనారోగ్యానికి,ప్రమాదాలబారిన పడుతున్నామని,స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పెడ చెవిన పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా రోడ్డుపనులు నత్త నడకన సాగుతున్నాయని, వాపోతున్నారు.గత కిందట కంకర పరిచిన కాంట్రాక్టర్ చేతులెత్తేయడంతో తమకు ఇబ్బందిగా మారిందని, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం గ్రామాల నుంచి ప్రజలు పలు రకాల, వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కంకర పరిచిన రోడ్డుపై ద్విచక్ర వహనాలపై వెళ్లాలంటే అక్కడా వెలువడుతున్న దూమ్ముతో, వాహనదారులకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయలని, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు పలువురు కోరుతున్నారు.



# వివేకానంద రెడ్డి హత్యకు రూ. 40 కోట్ల డీల్

## వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి హత్య కేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు పోరుమామిళ్ల సభలో వైఎస్ షర్మిల విమర్శలు

**కడప,మే1:** బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు రూ. 40 కోట్ల డీల్ జరిగిందని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని, ఆ సమయంలో తమకు ఈ విషయం తెలియదని, ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చెప్పారు. బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్లలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడూ.. వివేకాను అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని అన్ని ఆధారాలు చెబుతున్నాయని, మొబైల్ రికార్డ్స్,గూగుల్ లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయని పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని సీఎం జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా చేసి అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారని మండిపడ్డారు. ఇది అన్యాయం, అధర్మం అని, తాను వైఎస్సార్ బిడ్డను కనుక నిజం కోసం పోరాడతానని స్పష్టం చేశారు. గతంలో కడప ఎంపీగా వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్), వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచి సేవలు అందించారు. ఇప్పుడు వారి దారిలో నడవాలని వైఎస్సార్ బిడ్డనైన తాను కడప ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు షర్మిల. గతంలో ఏం జరిగిందో తెలియక అవినాష్ రెడ్డికి టికెట్ ఇచ్చినట్లయితే, ఇప్పుడు బాబాయ్ వివేకా హత్య కేసుతో సంబంధం ఉందని తెలిసినా ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం అన్నారు. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్నానని, మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారా ? అని ప్రజల్ని ఆలోచించుకోవాలన్నారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చాను. ఇక్కడే ఉంట.. ప్రజలకు సేవ చేస్తాను. కడప ఎంపీగా తనను గెలిపిస్తే.. కేంద్రం మంత్రిని కూడా అయి– ప్రత్యేక హోదా సాధించుకొని వస్తానని షర్మిల హామీ ఇచ్చారు. పీ సీఎం జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ఆయన ఆశయాలను ఒక్కటైనా అమలు చేశాడా ? అని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ కొడుకు అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడు, వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ, నేడు ఏపీలో అప్పు లేని రైతు ఎక్కడ లేదు అని విమర్శించారు. పంట నష్టపరిహారం అని జగన్ మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం, 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు.



## ఓ సిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన: మంత్రి కొండా సురేఖ





**వరంగల్ : మే 1, :** వరంగల్, కాశీబుగ్గ ప్రాంతంలో ఓ సిటిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా.కడియం కావ్య పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొండా సురేఖ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డా. కడియం కావ్య కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య గారు మాట్లాడుతూ.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.మతతత్వ పార్టీల మాటలు నమ్మద్దు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి.నరేంద్ర మోడి భక్షకుడు. బిజెపి పదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదు.బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోంది.మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. .అదానీ, అంబానీలకు అండగా మోదీ నిలుస్తున్నారు.వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు.బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశంలో కుల మతాల మధ్య విద్వేషాలు పెరిగాయే తప్పఅభివృద్ధి జరగలేదు.దేశ సమైక్యతను విచ్చిన్నం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలి.రాహుల్ గాంధీ ప్రదాని ఐతే దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయి.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపోందించింది.దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహణఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు 50శాతం ఇస్తున్న రిజర్వేషన్ పరిమితి పెంచుకుందాం.మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలి.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ గోపాల్ నవీన్ రాజు గోరంట్ల రాజు కార్పొరేటర్లు నరేందర్, పురా?న్,సురేష్ జోషి , అనిల్ , జి బాబు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**అనంతగిరి: మే 1,** 138 వ మేడే సందర్భంగా అనంతగిరి మండలం వాయిల




సింగావరం తాపీ మేస్త్రీల అధ్యక్షుడు మేళ్లచెరువు నరేందర్ . జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల చెమట, నెత్తుటితో కూడిన అదనపు విలువను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తిన పెట్టుబడిదారుల దోపిడీపై, వేతన బానిసత్వంపై 1886 మే మాసంలో ఉద్యమించిన కార్మికుల పోరాట విజయమే మేడే అని అన్నారు .ప్రపంచీకరణ రూపంలో హరిస్తున్న కార్మిక హక్కులను పరిరక్షించుకోవాలంటే శ్రమ జీవులకు ప్రతిఘటన తో తప్ప మరో మార్గం లేదని అన్నారు .దేశంలో కార్మికులను నిలువు దోపిడి చేస్తున్న ప్రభుత్వంపై ఉద్యమమై ఎదిరించాల్సిన అవసరం, సమస్యలను పరిష్కరించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.చరిత్ర పొడవునాబానిసత్వం, అర్థ బానిసత్వం, వేతన బానిసత్వంపైన చెలరేగిన వర్గ పోరాటాలే ఆయా సమాజాల మార్పునకు హేతువు అనే మార్క్సిస్టు చలన సూత్రాల వెలుగు ప్రపంచమంతా ప్రసరించిందని అన్నారు. కార్యక్రమంలో . వాయిల సింగారం తాపీ మేస్త్రి అధ్యక్షుడు .మేళ్లచెరువు నరేందర్. ఉపాధ్యక్షులు రాంబాబు. కార్యదర్శి. శ్రీను కలకొండ బిక్షం వీరస్వామి రమేష్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడాల్సిందే

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,మే1:** దశాబ్దకాలంపాటు మోడీ నేతృత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందనీ, హక్కుల పునరుద్ధరణ జరగాలంటే మళ్లీ పోరాటాలే శరణ్యమనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల దినోత్సవమైన మేడేను పురస్కరించుకుని విజయవాడ గవర్నరుపేటలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయం వద్ద మేడే పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రామికవర్గ, అన్ని వర్గాల కష్టజీవుల జీవనోపాధిపై అమానుష దాడులకు పాల్పడుతోందన్నారు. బిజెపి ప్రభుత్వ వివక్షత, ప్రతీకార వైఖరి కారణంగా తీవ్రమైన సవాళ్లను, ఆర్థిక అవరోధాలను ఎదుర్కొన్నప్పటికీ కేరళలోని కార్మికులు, కష్టజీవుల హక్కులను, వారి జీవనోపాధిని కాపాడేందుకు ప్రజానుకూలమైన విధానాలను అమలుచేయటానికి కృషిచేస్తున్న ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. దేశంలో ఎన్‌డిఎ కూటమిని ఓడించి, ఇండియా బ్లాక్ కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. కార్మికులు, శ్రామికులు తమ హక్కులు పునరుద్ధరణ కావాలంటే రాబోయేకాలంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com